విలేకరులు కావలెను
తక్కువ సమయంలోనే ప్రజల ఆదరణ పొందుతున్న
తెలుగు దినపత్రికకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,
నియోజకవర్గ ఇన్చార్జ్,
మండల రిపోర్టర్స్ కావలెను.
ఏక్ దం న్యూస్
8790055545

ఏక్ దం న్యూస్
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 25 ఏప్రిల్ 2025 తెలంగాణ సంపుటి : 01 సంచిక 05 పేజీలు 04

## ఒక్క మార్కుతో 1.85 లక్షల మంది విద్యార్థుల

# భవిష్యత్తు చీకట్లో..!



**- ఇంటర్మీడియట్ ఫలితాల్లో విపరీత ప్రభావం**

**- మే 22 నుంచి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు**

ఏక్ దం న్యూస్, హైదరాబాద్:

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు వేలాదిమంది విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. ఒక్క మార్కు తేడాతో దాదాపు 1.85 లక్షల మంది విద్యార్థులు ఫెయిల్ కావడం విద్యార్థులే కాక తల్లిదండ్రులను కూడా తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 71.37%గా నమోదైంది. ఇందులో గురుకుల విద్యాసంస్థలు 83.17% ఉత్తీర్ణతతో ముందంజలో ఉన్నాయి. ఇక, బైపీసీ స్ట్రీమ్‌లో ఓ విద్యార్థిని 997 మార్కులు, ఎంపీసీలో నలుగురు విద్యార్థులు 996 మార్కులు సాధించడం గర్వకారణం. దేవరకొండ గిరిజన సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కూడా 996 మార్కులతో మెరిచింది.

**ఒక్క మార్కు... ఒకే ఒక్క మార్కు...!**

ఇంతమంది విద్యార్థులు ఒక్క మార్కు తేడాతో ఫెయిల్ కావడం పట్ల విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, గ్రేస్ మార్కుల విధానం, రీవాల్యుయేషన్ పాలసీపై స్పష్టత అవసరమని సూచిస్తున్నారు. రీవాల్యుయేషన్,రీకౌంటింగ్ ద్వారా పాస్ అయ్యే అవకాశం ఉందని, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆశిస్తున్నారు.

**మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

ఇంతలో బోర్డు అధికారులు మే 22 నుంచి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ మే మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి, ఈ సప్లిమెంటరీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు సహకరించాలని కోరుకుంటున్నాం.

# జేఈఈ మెయిన్స్‌లో ఎస్సీ , బీసీ గురుకులాల విద్యార్థుల అద్భుత విజయం



ఏక్ దం న్యూస్, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మరియు బీసీ గురుకుల విద్యార్థులు 2025 జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో అద్భుతంగా రాణించడం పట్ల గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ఎస్సీ గురుకులాల నుంచి 525 మంది, బీసీ గురుకులాల నుంచి 63 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని తెలియజేశారు. ఇది ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ గురుకులాల విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పే విధంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ గురుకులాల లెక్చరర్లు, ఉపాధ్యాయులు మరియు సెక్రటరీ అలుగు వర్షినికి, అలాగే బీసీ గురుకులాల సెక్రటరీ సైదులుకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల నిబద్ధతతో పాటు ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ఇవేళా ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల మెనును 40 శాతం పెంచడం, గురుకుల విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్లే ఈ విజయానికి దారితీసిందని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇకపై మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయాలను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశాన్ని విచిన్నం చేసేందుకే ఉగ్రదాడి

## బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్



ఏక్ దం న్యూస్, కరీంనగర్:

జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో పహల్గాం ప్రాంతంలోని బైసరీన్ వ్యాలీలో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ తీవ్రంగా ఖండించారు. మతం పేరుతో మారణ హోమం సృష్టించడమంటే మూర?త్వం," అని వ్యాఖ్యానించిన గణేష్, ఉగ్రవాదుల దాడిని భారతదేశాన్ని అస్థిరపరిచే కుట్రగా అభివర్ణించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం మత చాందస ఉగ్ర మూకలు అమాయక పర్యాటకులపై దాడి చేయడం క్రూరమైన చర్యగా పేర్కొన్నారు. మతం ముసుగులో భారతీయుల ఐక్యతను దెబ్బతీయాలనుకునే ప్రయత్నాలు ఎప్పటికీ విఫలమవుతాయ్" అని స్పష్టం చేశారు. ఉగ్ర మూకల దాడిలో మృతి చెందినవారికి సంతాపం తెలియజేస్తూ, గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భద్రతా దళాలు లేకపోవడం పరిపాలన వ్యవస్థ వైఫల్యంగా అభివర్ణించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని ఉగ్రవాదులకు తగిన మూల్యం చెల్లించించాలంటూ పిలుపునిచ్చారు. భారతదేశం ఎప్పుడూ ధైర్యంగా తలెత్తి నిలుస్తుంది. ఈ దేశ భద్రతకు ప్రతి న్యాయవాది, ప్రతి పౌరుడు తమ వంతు పాత్రను పోషించాలి" అని జక్కనపల్లి గణేష్ వెల్లడించారు.

## పహల్గాం మారణకాండకు గాలిపెల్లి కుమార్ నిరసన



ఏక్ దం న్యూస్, కరీంనగర్:

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో నిన్నటి రోజున జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొతులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ, ఉగ్రవాదం, మతోన్మాదం అనే రెండు భూతాలు ప్రపంచ శాంతిని దెబ్బతీస్తున్నాయి. మతం ముసుగులో అమాయకులపై దాడికి పాల్పడుతున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాల్సిన సమయం వచ్చింది అన్నారు. ఇలాంటి చర్యలకు ఇక తావులేకుండా కేంద్ర ప్రభుత్వం పుల్వామా తరహాలో సర్జికల్ స్ట్రైక్‌లతో ఉగ్ర మూకలకు తగిన బుద్ధి చెప్పాలి, పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విధంగా దృఢ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సివిల్స్‌లో 11వ ర్యాంక్ సాధించిన శివనగర్ బిడ్డ సాయి శివానికి ఘన సన్మానం

ఏక్ దం న్యూస్, వరంగల్:

అఖిల భారత సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన శివనగర్ నివాసితురాలు ఇట్టబోయిన సాయి శివాని ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో 11వ ర్యాంకు సాధించి, తన కుటుంబం, ప్రాంతం, రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా శివనగర్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ మేరుగు అశోక్ తన బృందంతో కలిసి ఆమెను ఘనంగా సన్మానించారు. అలాగే శివాని తల్లిదండ్రులు రాజ్ కుమార్ , రజిత ను ప్రత్యేకంగా అభినందించారు. సాయి శివానిని చూసి యువత ప్రేరణ పొందాలని, ఆమె స్ఫూర్తిదాయక ప్రయాణం మరిన్ని విద్యార్థులను సివిల్స్ లక్ష్యంగా ముందుకు నడిపించాలని పాల్గొన్న ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం రవి, అంకతి అఖిల్, తౌటం శివ, లింగం తదితరులు పాల్గొని శివానిని అభినందించారు



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ చింతకుంట విద్యార్థిని స్పందన



**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**
టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ చింతకుంట రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన ఏంఇసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని చందు స్పందన 1000 మార్కులకు 900 మార్కులు సాధిస్తూ చదువులో తన ప్రతిభను చాటింది. చదువుతో పాటు క్రీడలలోనూ ఆమె విశేష ప్రదర్శన చూపించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. విజయవాడలో జరిగిన అండర్–19 నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనడం, సిద్దిపేట అండర్–19 స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌లో సిల్వర్ మెడల్, గుండుమల్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌లో బ్రాంజ్ మెడల్, తొర్రూరు అండర్–19 బీచ్ వాలీబాల్ టోర్నమెంట్లో గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు, ఇలా చదువు మరియు క్రీడలలో సమాన ప్రతిభ కనబరిచిన స్పందనను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్, పీఇటి , వాలీబాల్ కోచ్ మరియు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ప్రతిభకు ప్రోత్సాహం ఇచ్చే విద్యా వ్యవస్థలో ఇలాంటి విద్యార్థినుల విజయాలు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాదులది పిరికిపంద చర్య

## డివైఎఫ్ఐ

- జమ్మూకాశ్మీర్ దాడిని ఖండిస్తూ స్థానికంగా ర్యాలీ, నివాళులు

- కేంద్రం కాశ్మీర్ శాంతి కోసం కఠిన చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ నాయకులు




**ఏక్ దం న్యూస్, కరీంనగర్ :**
జమ్మూ కాశ్మీర్‌లోని పాహాల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి తీవ్రంగా ఖండించారు. ఇది పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ చౌక్ లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, మృతులకు కోవతులతో నివాళులు అర్పిస్తూ నిర్వహించారు. డివైఎఫ్ఐ అధ్యక్షులు డి. నరేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలతో పాటు దేశంలోని ప్రతి పౌరుడికి రక్షణ కల్పించడంలో విఫలమైంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న సంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. శాంతియుత భారతదేశాన్ని ఉగ్రదాడులతో దెబ్బతీయాలనే కుట్రను ప్రజల ఐక్యతతో తిప్పికొట్టాలని, మరణించిన కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శి రాజు, నాయకులు రవీందర్, విగ్నేష్, మోజేష్, అభిలాష్, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ చింతకుంట విద్యార్థినులు



అమూల్య



తనుష్ణ



స్వాతి

**ఏక్ దం న్యూస్ కరీంనగర్:**
కరీంనగర్ జిల్లాలోని టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ చింతకుంట రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అపూర్వ ప్రతిభను ప్రదర్శించి, పాఠశాల పేరు గర్వపడేలా చేశారు. అమూల్య (సీఈసీ – 2వ సంవత్సరం) మొత్తం 1000 మార్కులకు 970 మార్కులు సాధించి పటిష్టమైన విజయం సాధించింది. యం. తనుష్ణ (సీఈసీ–1వ సంవత్సరం) 500 మార్కులకు 485 మార్కులు సాధించింది, కే. స్వాతి (సీఈసీ – 1వ సంవత్సరం) 500 మార్కులకు 483 మార్కులు సాధించి మెరిసింది. వీరిచే కనబరచిన ఈ గొప్ప ఫలితాలపై పాఠశాల ప్రిన్సిపల్ , వైస్ ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయ సిబ్బంది అంతా విద్యార్థినుల కృషిని ప్రశంసిస్తూ, వారి భవిష్యత్తు మరింత ముందు ఉండాలని ఆకాంక్షించారు.

## వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం







**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**
స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్ వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, “పుడమి తల్లిని రక్షించుకోవడం మనందరి బాధ్యత. ఈ మారుతున్న పర్యావరణ పరిస్థితుల్లో మానవ చర్యలు అనుకూలంగా ఉండాలి. భావితరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించేందుకు మనందరం కృషి చేయాలి” అని ఆకాంక్షించారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ తీరు కోవెల శ్రీనివాస్ ధరిత్రి దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల చొరవ ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్తులో పర్యావరణ సంక్షోభాలను నివారించేందుకు స్వచ్ఛత, మొక్కలు నాటడం వంటి చర్యల్లో ముందుండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డా. రౌతు రాధాకృష్ణ, డా. పడాల తిరుపతి, డా. కందుకూరి కాలజ్యోతి, డా. అసంపల్లి స్వరూప రాణి, డా. మహమ్మద్ తాజుద్దీన్, డా. దాస్యపు రమ్య తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**

నగరంలోని ప్రముఖ కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఈరోజు ప్రీ–ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమ ప్రాథమిక విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తిచేసిన ఆనందాన్ని ఈ సందర్భంగా పాఠశాల వాతావరణం మొత్తం ఆనందకలకలంగా మారింది. గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లలో చిన్నారులు మెరిసిపోతూ, వేదికపై సర్టిఫికెట్లు అందుకుంటుండగా తల్లిదండ్రుల ముఖాల్లో గర్వకళలు వెల్లివిరిశాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ జోన్ వద్ద తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి మధుర క్షణాలను కెమెరాల్లో బంధించుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల కరస్పాండెంట్ శ్రీ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా, తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం. ప్రతి కార్యక్రమాన్ని విద్యార్థులకు గుర్తుండిపోయేలా నిర్వహించడం మా ప్రత్యేకత," అని అన్నారు. అలాగే, తల్లిదండ్రుల విశ్వాసం, మద్దతుతో ప్రతి సంవత్సరం ముందుకు సాగుతున్నామని, రాబోయే విద్యా సంవత్సరంలోనూ అదే స్థాయిలో సహకారం కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అర్చన, అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆయమ్మ కుటుంబానికి ఐసిడిఎస్ ఆర్థిక సహాయం

**- మృతురాలు ప్రమీల కుటుంబానికి 10 వేల రూపాయలు, 50 కిలోల బియ్యం అందజేత**

**- చిగురుమామిడి అంగన్వాడీ సిబ్బంది ఆదర్శంగా నిలిచిన సేవా కార్యక్రమం**



**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడీ ఫస్ట్ సెంటర్ ఆయమ్మ మీనుగుల ప్రమీల (61) ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణంతో దిగ్భ్రాంతికి లోనైన కుటుంబ సభ్యులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు దహన సంస్కారాల కోసం అందజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత ప్రమీల మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం చిగురుమామిడి అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు కలిసి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. గత 25 సంవత్సరాలుగా అంగన్వాడీ సెంటర్ లో విధులు నిర్వర్తిస్తూ అత్యంత క్రమశిక్షణతో ఆదర్శ సేవా దృక్పథం చూపారు," అని సూపర్వైజర్ శ్రీలత తెలిపారు. ప్రమీల సేవలు అందరికి ఆదర్శంగా నిలుస్తాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ, సంపూర్ణ, ఇందిరా, పద్మ, కనకవ్వలు తదితరులు పాల్గొన్నారు. సౌజన్యంతో, సామాజిక బాధ్యతతో కూడిన ఈ చర్య స్థానికంగా ప్రశంసలు పొందింది.

## పహాల్గం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కోయడ వేణు గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**

**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**

జమ్మూ కశ్మీర్ లోని పాహల్గాం బైసారిన్ వ్యాలీ లో టూరిస్టులపై జరిగిన హృదయ విదారకమైన ఉగ్రదాడిని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోయడ వేణు గౌడ్ గారు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో లష్కరే తోయిబాకి అనుబంధంగా ఉన్న రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాదులు ఆర్మీ యూనిఫాం ధరించి మతాన్ని అడిగి, వ్యక్తుల గుర్తింపు కార్డులు పరిశీలించి, వారి మతాన్ని నిర్ధారించుకొని అతి దారుణంగా హత్యలు జరిపినట్లు సమాచారం. కొందరిని "కాలమా" అంటే ఇస్లాం విశ్వాసాన్ని తెలుపు ప్రమాణం అడిగి పరీక్షించి, ముస్లింలు కానివారిని ఉగ్రవాదులుగా చంపిన తీరు హేయమైనది, అమానవీయమైనది. ఈ ఘటనలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడం దేశ ప్రజలందరినీ విషాదంలో ముంచిందన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలకు కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇవ్వాలని, బాధితుల కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## విలేకరులు కావలెను

తక్కువ సమయంలోనే ప్రజల ఆదరణ పొందుతున్న

తెలుగు దినపత్రికకు

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,

నియోజకవర్గ ఇన్చార్జ్,

మండల రిపోర్టర్స్ కావలెను.

**ఏక్ దం న్యూస్**

**8790055545**








# అభాగ్యులకు అండగా "ఆధరణ సేవా సమితి"



**– పెయింటింగ్ కార్మికుడికి నిత్యావసర సరుకులు, వీల్ చైర్ పంపిణీ**

**- దాతల సహకారంతో ఆదర్శమయమైన సేవలు**

**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**

పట్టణంలోని జ్యోతినగర్‌కు చెందిన పెయింటింగ్ కార్మికుడు అక్కిరాజు సురేష్ ఇటీవల ఓ భవనానికి రంగులు వేస్తుండగా ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద సమాచారం తెలుసుకున్న ఆధరణ సేవా సమితి స్పందించి ఆదర్శంగా ముందుకొచ్చింది. సంస్థ అధ్యక్షురాలు కర్రె పావని రవి నేతృత్వంలో, దాతల సహకారంతో గురువారం సురేష్ నివాసానికి వెళ్ళి, వీల్ చైర్, ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం బస్తావారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కర్రె పావని మాట్లాడుతూ సురేష్ వెన్నెముకకు తీవ్ర గాయం కావడంతో పాటు రెండు కాళ్లు పని చేయకపోవడం వల్ల ఆ కుటుంబం పూర్తిగా ఆదాయరహితంగా మారింది. భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలతో వారి కుటుంబం తీవ్ర సమస్యల్లో ఉంది. ఇలాంటి బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. దాతలు ముందుకు రావాలి. అలాగే ప్రభుత్వ అధికారులు స్పందించి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు సంతోష్ రెడ్డి సరస్వతి, సంపత్, వీణ తదితరులు పాల్గొన్నారు